19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 19 డిసెంబరు 2025

పేజీలు 8



- వీరేపల్లి ఆదర్శ పాఠశాలలో బాలికల హాస్టల్ భవనం ప్రారంభం
- నారా లోకేష్ మంత్రి అయ్యాక అనేక మార్పులు: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థినుల హాస్టల్ భవనాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. అన్ని వసతులతో హాస్టల్ భవనాన్ని నిర్మించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చక్కగా చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని బాలికలకు ఎమ్మెల్యే సూచించారు. విద్య కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. విద్యార్థుల్లో పరిజ్ఞానం పెంచడం, ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పించడం, పాఠశాలల్లో వసతులు కల్పించడం లాంటి అంశాలపై లోకేష్ ఎక్కువగా దృష్టి పెట్టారని చెప్పారు. ఉపాధ్యా యులు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని గమనించి విద్యాబోధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.సురేష్ బాబు, ఎంఈఓ పి.వి రమణయ్య, ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ వెంకట సుధారాణి, పాఠశాల చైర్మన్ తాటితోటి ప్రభాకర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కంరాజు నరేష్, పార్టీ నాయకులు కే ఆదినారాయణరాజు, జి.సత్య ప్రభాకర్, ఎం.ప్రభాకర్‌రావు, ఎం.గురవయ్య, డి.నరసింహం, పోలుబోయిన శ్రీనివాసులు, మహేశ్వర రావు, చింతల సింగయ్య, తొట్టెంపూడి మాల్యాద్రి, మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో రెండో రోజు జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు





## ఎంపి రామ్మోహన్‌నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వ హించారు. కేక్ కటింగ్ చేయించి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాగుంటతో పాటు సహచర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు.



## ఆన్‌లైన్ కొనుగోలు, అమ్మకాలు నియంత్రణకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజిటల్ బంగారం ఆన్‌లైన్‌లో దేశం, విదేశాల్లో కొనుగోలు, అమ్మకాలు జరుపుటకు నమోదైన సంస్థలు, గత అయిదేళ్లలో భారతీయులు కొన్న బంగారం విలువ, మొత్తం ఫిర్యాదులు, అవగాహన గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయక మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. దేశం, విదేశాలలో డిజిటల్ బంగారం ఆన్‌లైన్‌లో కొనుగోలు, అమ్మకాలు జరిపి సంస్థలను నమోదు చేయబడలేదని, 2020 నుండి 2025 వరకు జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (టెలిఫోన్ సేవ) ద్వారా వచ్చిన డిజిటల్ బంగారానికి సంబంధించి దేశం మొత్తంలో వినియోగదారుల నుంచి 371 ఫిర్యాదులు రాగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 17 వచ్చాయని తెలిపారు. ఆన్‌లైన్ డిజిటల్ బంగారం కొనుగోలు, అమ్మకాలపై అవగాహన కల్పనకు ఎలాంటి కార్యక్రమాలు ప్రారంభించలేదని, అయితే భారత సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు 8-11-2025న బంగారం సంబంధిత ఆర్థిక ఉత్పత్తుల సమాచారం గురించి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు హెచ్చరిక చేసిందని తెలిపారు. భారత సెక్యూరిటీలు, మార్కెట్ల బోర్డు (సెబీ) రిజిస్టరు చేయబడిన మధ్యవర్తి సంస్థల ద్వారానే నియంత్రత బంగారు ఉత్పత్తుల చేయాలని, సెబి గుర్తింపబడని వెలుపల సంస్థల ద్వారా చేస్తే ప్రమాదాలు ఉండునని, సెక్యూరిటీ, స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారుల రక్షణ విదానమేదీ లేదని, అవగాహన కల్పించబడిందని కేంద్రమంత్రి తెలియజేశారు.

## వేటపాలెం యువకుడి ప్రతిభకు జాతీయ గుర్తింపు



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం.సురేష్ (హెచ్‌సి-405) జాతీయ, అఖిల భారతీయ పోలీస్ వాటర్ స్పోర్ట్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి పలు పతకాలు సాధించారు. ఆయన విజయాలతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గౌరవం లభించింది. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా, చీరాల నియోజకవర్గం, వేట పాలెం మండలం వేటపాలెంకు చెందిన ఎం.సురేష్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలోని 1వ బెటాలియన్ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2009 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబు ల్‌గా సేవల్లో చేరిన ఎం.సురేష్, 2011 నుంచి వాటర్ స్పోర్ట్స్ (కానోయింగ్/కయాకింగ్) క్రీడల్లో ప్రత్యేక శిక్షణ పొందుతూ తన ప్రతిభను నిరంతరం మెరుగుపరుచుకుం టున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన 8వ జాతీయ డ్రాగన్ బోట్స్ ఛాంపియన్‌షిప్-2017లో 500 మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించారు. అలాగే 12వ అఖిల భారతీయ పోలీస్ గేమ్స్ వాటర్ స్పోర్ట్స్ ఛాంపి యన్‌షిప్-2012లో 1000 మీటర్ల విభాగంలో కాంస్య పతకం, 500 మీటర్ల విభాగంలో వెండి పతకం, 200 మీటర్ల విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్నారు. అదేవిధంగా 2013లో మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో జరిగిన 13వ అఖిల భారతీయ పోలీస్ గేమ్స్ వాటర్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో 1000 మీటర్ల విభాగంలో రెండు కాంస్య పతకాలు, 500 మీటర్ల విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. ఈ విధంగా అఖిల భారతీ య పోలీస్ గేమ్స్‌లో మొత్తం

మిగతా 6లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పల్స్‌పోలియో విజయవంతం చేయాలి: డాక్టర్ వెంకటలక్ష్మి



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమర్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 21-తేదీ ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని జంపని లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించండి పోలియో మహమ్మారిని తరిమివేయండి అని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పోలియో చుక్కలు వేయించండి - అంగవైకల్యాన్ని నిరోధించండి,అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలి అనే నినాదములతో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కొన్ని శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు,ఎంఎల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్ మేకాశంకర ప్రసాద్ ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బస్టాండు ప్రయాణంలో ఉన్నా కూడా చిన్నారులందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలని 22 23 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించని వారిని గుర్తించి పోలియో చుక్కలు వేస్తారన్నారు. గ్రామ ప్రజలు చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి తెలియజేశారు.



## రోటరీ క్లబ్ పర్చూరు సెంట్రల్ సేవా కార్యక్రమం

పర్చూరు,మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక బదిరుల పాఠశాలలో గురువారం సేవా కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ కుమార్తె మౌనిక పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు రూ.17,000 విలువైన ఆటవస్తువులు బహూకరించి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణమోహన్ మాట్లాడుతూ, పాఠశాలకు భవిష్యత్తులో అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, ఏజీ నాగభైరు శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది మరియు మౌనిక బంధుమిత్రులు పాల్గొన్నారు.



## రామాపురంలో శక్తి యాప్ అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో వేటపాలెం మండలం రామాపురంలో గురువారం శక్తి టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఏ హరిబాబు, పి.సి సుబ్బారావు, మహిళా కానిస్టేబుల్స్ సిహెచ్ సునీత, బి.ధనలక్ష్మి పాల్గొన్నారు.కార్యక్రమంలో మహిళలకు శక్తి యాప్ ఉపయోగం, ఆపద సమయంలో యాప్ ద్వారా సహాయం పొందే విధానం, యు టీజింగ్ నివారణ, శక్తి హెల్ప్‌లైన్ నంబర్స్ గురించి వివరించారు. అలాగే మైనర్ డ్రైవింగ్, సైబర్ క్రైమ్‌ల పరంగా అవగాహన కల్పించారు.



## పదోతరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థిని విద్యార్థులకు బాచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు బాచేపల్లి శివప్రసాద్ రెడ్డి (దర్శి శాసనసభ్యులు) దాతృత్వంతో బి.వి కృష్ణారెడ్డి సహకారంతో ఉచితంగా ఆల్ ఇన్ వన్ మెటీరియల్ అందించడమైనది. ముఖ్యఅతిథిగా వచ్చిన బి. వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్ ద్వారా పరీక్షలు యందు మంచి మార్కులు సంపాదించుకోవడానికి మరియు జ్ఞానాన్ని పెంచుకోవడానికి చదవాలని, క్రమశిక్షణ కలిగి తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, 10వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ కార్యకర్త మృతి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలోని పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్త సునీత అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. సునీత గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలిసిన తర్వాత కొల్లూరు మండల అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు సునీత, ఫజరున్నిసాలు, సిఐటియు నాయకులు, అగస్టీన్, కృష్ణమోహన్, సుబ్బారావు మృతదేహాన్ని దర్శించి నివాళులర్పించారు. అమృతలూరు ప్రాజెక్ట్ అంగన్వాడీల అధ్యక్షురాలు బసవమ్మ, వివిధ మండలాల అంగన్వాడీలు సెక్టర్ల లీడర్లు సునీత మృతదేహానికి దర్శించి నివాళులర్పించారు.

## బాపయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న నిజాంపట్నం ఎక్స్ సర్వీస్ మేన్ కాలనీ ఎం పి యు పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్కా బాపయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాట్స్ చైర్మన్ పెన్నమనేని ప్రశాంత్ అధ్యక్షులు మండాడి శ్రీహరిజన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేవీస్. లక్ష్మణ్ రావు బాపయ్యకు జ్ఞాపికాలు, మెరిట్ సర్టిఫికెట్ అందించి దృశ్యాలువాతో సత్కరించారు. 24 సంవత్సరాలుగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి బాపయ్య చేసిన సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న బాపయ్యను నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, యుటిఎఫ్ నిజాంపట్నం మండల శాఖ అధ్యక్షు లు వై. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ చ్. గణేష్ రావు, జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు డి .హరిబాబు, ఆరిపున్నీసా, మండల ంలోని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.




## పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల లో గురువారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు పోటీలను నిర్వహించారు.మండల విద్యాశాఖాధికారి నీలం దేవరాజ్ పోటీలను ప్రారంభించి నిర్వహించడం జరిగింది.సైన్సు ఎగ్జిబిషన్లో మొత్తం 24 ప్రాజెక్టు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.విజేతలు గా వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం పెసర్లంక పాఠశాలకు చెందిన సతీష్ యలవర్తి, గ్రూపు విభాగంలో ప్రథమ స్థానం పెదపూడి పాఠశాలకు చెందిన నవ్య.జగదీష్ టీం,ఐలవరం పాఠశాలకు చెందిన మోనేష్ టీం,టీచర్ విభాగంలో తీయమరా ఉన్నత పాఠశాల కు చెందిన ఉమామహేశ్వర రావువిజేతలుగా గెలవడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖా ధికారి మండల సైన్స్ కో ఆర్డినేటర్ అంబటి జాకబ్,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వర రావు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టురోగులకు పెన్షన్ పెంచాలి: సినీదర్శకుడు దిలీప్‌రాజా




బాపట్ల, మేజర్‌న్యూస్: కుష్టురోగులకున్న శాశ్వత గాయాల రీత్యా ప్రభుత్వం పెన్షన్ పెంచవలసిన ఆవశ్యకత ఉందని 'మా-ఏపీ' వ్యవస్థాపకులు,సినీ దర్శకుడు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు.స్థానిక బేతాని కాలనీ సమీపంలో గురువారం కుష్టురోగులకు క్రిస్టమస్ సందర్భంగా నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో దిలీప్ రాజా మాట్లాడుతూ మల్టీ డ్రగ్ థెరపీ వైద్యవిధానం అమల్లోకి వచ్చినప్పటినుండి కుష్టు వ్యాధి కొంతమేరకు వెనుకంజ వేసిందన్నారు. అయితే ప్రాథమిక దశలోనే చెవు దగ్గర స్కిన్ స్మియర్ పరీక్ష చేపిం చుకుంటే వ్యాధిని నిరోధించవచ్చన్నారు ఒకప్పుడు కుష్టువ్యాధి శాపగ్రస్తులకు వస్తుందనే నానుడి నుండి ప్రస్తుత వైద్య విధానం వ్యాధిని అదుపులోకి తెచ్చే దిశగా వచ్చిందని పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి పేర్కొన్నారు.క్రిస్టమస్ బహుమతుల పంపిణీ కార్యక్రమం లో సహాయ దర్శకుడు నరేష్ దోనే,ఏషయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక విద్యా వనరుల భవనంలో గురువారం మండల స్థాయిలో విద్యార్థులకు లెవెల్ 2 విభాగంలో 6 ,7,8 తరగతుల విద్యార్థులకు జరిగిన వ్యాసరచన పోటీలలో వీ.కొప్పెరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానాన్ని సొంతం చేసుకోగా,లెవెల్ 3 లో,9,10 తరగతుల విద్యార్థుల విభాగంలో బల్లికురవ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సొంతం చేసుకున్నారు.మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థులు ఈనెల 22వ తేదీన బాపట్లలో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని ఎంఈవోలు కే శ్రీనివాసరావు,కే.రమేష్ బాబులు విద్యార్థులకు వివరించారు.ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ పోటీలను ఆంగ్ల బోధకుడు ఇస్మాయిల్ నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఉత్సాహంగా మండల స్థాయి సైన్స్ ఫెయిర్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనాశక్తిని పెంపొందించేందుకు మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను గురువారం పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం. వెంకట భాస్కర్, ఎం.జె. ఇందిరా ప్రసాద్ తెలిపారు.మండల స్థాయిలో మొత్తం ఏడు థీమ్స్‌పై రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్‌లతో వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడ్డారు. విద్యార్థులు తమ సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథంతో రూపొందించిన ప్రాజెక్ట్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, ప్రాజెక్ట్‌లు రూపొందించిన విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఉత్తమప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అకడమిక్, వ్రాత పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అంబవరం పాఠశాల పూర్వ విద్యార్థి ముదిరెడ్డిసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు యస్.యం. షరీఫ్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను నిర్ణయించుకుని కష్టపడి చదువుకుని మంచి ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌కు సన్మానం



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు పి ఆర్ కాలనీ లోని సంజీవిని స్వచ్ఛంద సేవా ఎడ్యుకేషన్ సొసైటీలో ఉంటూ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పిఆర్ కాలనీ, గిద్దలూరులో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే కింగ్ పోటీలలో ప్రతిభ కనబరచి విజేతలుగా నిలవడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. రమేష్‌బాబు, ఉపాధ్యాయులు టి.కె.యస్ ప్రసాద్, డి.ఉషా రాణి, యస్.రాజేశ్వరి, టి.వి.సరోజిని దేవి సంజీవిని ఎడ్యుకేషన్ సొసైటి నిర్వాహకులు రాజశేఖర్‌ని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయురాలు టి.వి. సరోజినీదేవి గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు 3000 ప్రోత్సాహక బహుమతిని అందించారు.

## టిడిపి నాయకుడు మల్లిని పరామర్శించిన డాక్టర్ లలిత్‌సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిడిపి నాయకులు కొట్టె మల్లిఖార్జున తండ్రి కొట్టె తిరుపతయ్య ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. పెద్ద కర్మ కార్యక్రమం సందర్భంగా దర్శి పట్టణం, అద్దంకి రోడ్డులోని శ్రీపద్మావతి కళ్యాణమండపం నందు కొట్టె తిరుపతయ్య చిత్రపటానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాలజి సాగర్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.డాక్టర్ లలిత్‌తో పాటు దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, కాట్రాజు నాగరాజు, మాజీ ఏఎంసి వైస్‌చైర్మన్ కర్ణ శ్రీను, కౌన్సిలర్‌లు, దర్శి నియోజక వర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామం లోని ఎరువుల దుకాణలను ఇంటర్నల్‌స్క్వాడ్ అండ్ మార్కాపురం ఎడిఎ బాలాజినాయక్, దర్శి మండల వ్యవ సాయాధికారి కె.రాధ తనిఖీ చేశారు. షాపులకు సంబం ధించిన లైసెన్స్ కాలపరిమితి, ఓ-ఫారం పొందుపరచుట జరిగిందా లేదా, ఈపాస్ మెషిన్ లోని స్టాక్, స్టాక్ రిజిస్టర్, గ్రౌండ్ బాలన్స్ నిల్వలను లెక్కించటం జరిగింది. ఓ- ఫారం ఉండి, కాలపరిమితి చెల్లిపోయిన 17.3 మెట్రిక్ టన్నుల ఎరువులు (10.26.26, 20.20.0.13,యం. ఓ. పి, జింక్ )నిల్వాలు, రూ. 6,12,250లు విలువ గల స్టాక్ కు స్టాప్ సేల్ ఇవ్వటం, డి.బి.టి చేయని నిలువలను వెంటనే క్రమబద్ధీకరించాలని, లైసెన్స్‌లో కాలపరిమితి చెల్లిపోయిన ఓ - ఫార్మ్‌ను పొందుపరచాలని తనిఖీలో భాగంగా దుకాణదారులకు మండల వ్యవసాయాధికారి ఆదేశాలు జారీ చేశారు.





# అనాధ పిల్లల భవిష్యత్తు మనందరి బాధ్యత

### స్వచ్ఛంధ సంస్థల ప్రతిధులతో జేసి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అనాధ పిల్లలను హక్కున చేర్చుకొని వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాల కృష్ణ పేర్కొన్నారు. గురువారం జేసి ఛాంబర్‌లో అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని సిసిఐలు యాజమాన్యం వారి సిసిఐలో ఉన్న పిల్లల రక్షణ, సంరక్షణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వారు అందిస్తున్న సేవలను అభినందిస్తు సమాజంలో ఉన్న అనాధ లేదా తల్లితండ్రి లేని పిల్లలను అనాధ పిల్లలు కాకుండా మన సొంత పిల్లలుగా భావిస్తూ వారిని తీర్చి దిద్దే బాధ్యత మనదే అని పేర్కొన్నారు. సిసిఐలో ఎవైన ఇబ్బందులు, అవసరాలు మా దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. పిల్లలకు బర్త్ సర్టిఫికెట్స్, ఆధార్‌లు సమకుర్చవలసిందిగా డిసిపివోకి తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన పిల్లలకు వారి కాళ్ళపై వారు నిలబడేలా స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ అందించాలని సూచించారు. జిల్లాలోని నాసరికంగా నిర్వహిస్తున్న ఏవైనా స్వచ్ఛంద సంస్థలు గుర్తించి వాటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎస్. సువర్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. దినేష్ కుమార్, మినష్ శక్తి కో ఆర్డినేటర్ ఇవంజిలిన్, సిసిఐ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: దోర్నాల లోని స్థానిక వివిధ ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి అయినా కె.రాజశ్రీ, సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు వారు ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చేసి ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్. స్టాక్ బోర్డు.లను, బిల్లు బుక్స్. ఇన్వాయిస్. లైసెన్స్ కాఫీ వంటి రికార్డులను పరిశీలించారు. లైసెన్స్ నందు పొందుపరచని 38.950 మెట్రిక్ టన్నుల ఎరువులను వాటి విలువ రూ.9,20,778 గల ఎరువు లను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలి పారు. ఈ తనిఖీ లో శ్రీ గురు సాయి ట్రేడర్స్ నందు 22.400 మెట్రిక్ టన్నుల ఎరువులు విలువ, రూ :6,65,050, శ్రీనివాస ట్రేడర్స్ నందు 8.100 మెట్రిక్ టన్నుల ఎరువుల విలువ రూ :93150/- మరియు కరోమండేల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ దుకాణం నందు 8.450 మెట్రిక్ టన్నుల ఎరువుల విలువ రూ.1,62,578 ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది, అలాగే ఎమ్మార్పీ. ధరలకు మాత్రమే ఎరువులు అమ్మకాలు చేయాలనీ, రైతులకు రసీదు లు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్.రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామన్నారు.ఈ తనిఖీ లో స్థానిక మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్, గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి వై.విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపిడివోకు టిడిపి నేతల అభినందనలు



పామూరు, మేజర్‌న్యూస్: మండల డిప్యూటీ ఎంపీడీవోగా హజరత్ అలీ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గురువారం టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పాలనలో పారదర్శకత ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తూ విధులను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ గౌస్‌బాషా మాటాడుతూ ప్రజలకు చేరువగా ఉండే పరిపాలన అందించడంలో హజరత్ అలీ కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీగౌస్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారుల సహకారం అవసరమని కొత్త బాధ్యతల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కావేరి రసూల్, ఖాజా బంతుల్లా, ఖాదర్ బాషా, నాయబ్ రసూల్, ఆర్‌ఆర్ రఫీ, మోబినా మౌలాలి, పులి నాయబా తదితర టిడిపి నాయకులు పాల్గొని హజరత్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంగోలులో మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్‌ఎఫ్ కింద మంజురైనా 24 మందికి 19,19,085 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ద ఇయర్'గా సీఎం చంద్రబాబుకు అవార్డు

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ -



దర్శి, మేజర్‌న్యూస్: దేశంలో సంస్కరణల ప్రయాణాన్ని స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు తీసుకెళ్లిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ఒకరని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసం అనే మూడు సూత్రాలపై ఆయన చూపిన అచంచల నిబద్ధతకే ఈ అవార్డు నిదర్శనమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాష్ట్రాభివృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు, సంస్కరణాత్మక పాలనకు చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సంస్కరణలే మార్గం -పాలనలో విశ్వాసమే మా లక్ష్యంఅని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## 20న వెంకటేశ్వర స్వామి నగరోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీహరిహర క్షేత్రంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 21వ నగరోత్సవం 20వ తేదీ శనివారం అత్యంత వైభవముగా జరగనుంది. శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 516కలసాభిషేకం ఉదయం 7 గంటల నుండి ఇసుక బాబు సెంటర్ నందు గల శ్రీ సాక్షి రామలింగేశ్వరస్వామి వారి గుడి ప్రక్కన శ్రీకృష్ణ మందిరం నుండి గరుడ వాహనముతో, 516 కలశములతో మహిళల ఊరేగింపుతో శ్రీ హరి హర క్షేత్రంనకు తరలివచ్చి శ్రీవెంకటేశ్వర స్వామి వారికి కలిసాభిషేకం జరుగుతుందని, కార్యక్రమానికి విశేషంగా గోవింద స్వాములు, అయ్యప్ప స్వాములు భవాని స్వాములు శివ స్వాములు సర్వ దీక్ష స్వాములు, భక్తులందరూ పాల్గొని శ్రీ స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు.

## స్వామిత్వ పథకం ద్వారా ప్రజలకు అధికారిక హక్కుపత్రాలు

పంగులూరు, మేజర్‌న్యూస్: స్వామిత్వ పథకం ద్వారా గ్రామాల్లో ఉన్న ఇళ్లను కొలిచి హక్కుదారులకు అధికారిక హక్కు పత్రాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీడీవో కే.స్వరూపరాణి అన్నారు. మండలం లోని బూదవాడ గ్రామ పంచాయితీ నందు ఎంపీడీవో కె.స్వరూపరాణి, చినమల్లవరం గ్రామ పంచాయితీ నందు డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ స్వామిత్వ గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ స్వామిత్వ గ్రామ సభ నందు లబ్ధిదారులకు వారి యొక్క సరిహద్దులు, విస్తీర్ణం కు సంబంధించి పి పి యం అందచేసి స్వామిత్వ యొక్క ప్రాముఖ్యత గ్రామ గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమములో నాయకులు కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షులు మన్నెం వెంకయ్య పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామంలో మొక్కే భవిష్యత్తు: ఏఎంసీ చైర్మన్ యారవ

పామూరు, మేజర్‌న్యూస్ : గ్రామం పచ్చగా ఉంటేనే ప్రజల జీవనం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి గ్రామంలో మొక్కలు విరివిగా నాటి పచ్చని గ్రామాలు, పరిశుభ్రత గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత అని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ పంచాయితీ పై పంచాయితీ అధికారులతో సమావేశం. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం పంచాయితీల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా ముందడుగు వేస్తోందన న్నారు.గత వైసిపి ప్రభుత్వంలో నిర్వీర్యమైన చెత్త సంపద కేంద్రాలను కూటమి ప్రభుత్వం మళ్లీ క్రియాశీలకంగా మారుస్తుందన్నారు. చెత్తను సంపదగా మార్చే విధానంతో గ్రామాల్లో శుభ్రతతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతా యన్నారు.గ్రామాలను పచ్చదనంతో నింపి పరిశుభ్రతకు చిరునామాగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవోలు సుందర రావు, హజరత్ అలీ తో పాటు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## అయ్యప్ప సేవలో హైవెండ్ ఉదయచంద్రరావు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: దాతల సహకారంతో మండల కాలం పాటు మాల ధరించిన స్వాములకు గత 20 సంవత్సరాల నుంచి నిర్విఘ్నంగా చద్ది కార్యక్రమంను నిర్వహిస్తున్నామని అయ్యప్పస్వామి దేవాలయ కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు అందించే చద్ది కార్యక్రమం 26 వ రోజుకు చేరుకొంది.ఈ సందర్భంగా పెదపల్లు ఉదయచంద్రరావు సుజాత దంపతులు అయ్యప్ప స్వామి, శివపార్వతులు,గణపతి,దుర్గాదేవి,శ్రీ వెంకటేశ్వర స్వాములకు అష్టోత్తర శతనామ పూజలు,పడిపూజలను చేశారు.అనంతరం స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు పెనుమెత్స శ్రీనివాసరాజు, ఆట్ల వేణుమోహన్ రెడ్డి, పరిమి దత్తాత్రేయశర్మ, గాజుల శ్రీనివాసరావు,మేడతాటి శేషగిరిరావు, నాయుడు వెంకటనారాయణ, పసుపులేటి కొండలు స్వామి తదితర కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

# అంగనవాడీలకు 5జి మొబైల్ ఫోన్లు పంపిణీ




బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంగన్వాడీ సిబ్బందికి రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన నూతన శామ్సంగ్ 5జి మొబైల్ ఫోన్లను గురువారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా అంగన్ వాడి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బం దికి రాష్ట్ర ప్రభుత్వం నూతన శామ్సంగ్ 5జి మొబైల్ ఫోన్లను అందజేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అందజేస్తున్న ఈ మొబైల్ ఫోన్లను సద్వినియోగం చేసుకుని అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను మరింత సమర్థవంతంగా , సులభతరంగా ప్రజలకు చేరవేయాలని అంగన్వాడీ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే దుకు అంగన్వాడి కార్యకర్తలకు అత్యాధునిక 5జి మొబైల్ ఫోన్లను ప్రభుత్వం అందిస్తోంది. గత ప్రభుత్వం పంపిణీ చేసిన 4జి ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో, సేవల ప్రావీణ్యం తగ్గకుండా ఉండేలా 5జినెట్‌వర్క్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్యే తెలిపారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైనా 24 మందికి 19,19, 085 లక్షల రూపాయల చెక్కులను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి శిక్షణలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన టిడిపి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎస్‌పురం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి పాల్గొన్నారు. టిడిపి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుల విధులు, బాధ్యతలు, పార్టీ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర విషయాలపై టిడిపి అధిష్ఠానం పెద్దలు వివరించినట్లు ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు వర్ల రామయ్య, ఎంఎల్సీ దీపక్ రెడ్డి, ఇతర పెద్దలను పలువురిని కలిసినట్లు బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి తెలిపారు.

# నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని పార్టీ బలోపేతానికి పాటుపడాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మంగళగిరి లోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందన్నారు. పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు మండల స్థాయిలో విజయవంతం అయ్యేందుకు చిత్త శుద్ధితో పనిచేయాల న్నారు .కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ చేసే ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు .విధులు ,బాధ్యతలపై అవగాహన కల్పించారు.

## ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు: గంగిరెడ్డి రమేశ్‌రెడ్డి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: కనిగిరి అభివృద్ధి ప్రదాత పేదల పాలిట పెన్నిధి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మండల యువ నాయకులు గంగిరెడ్డి రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధితోపాటు కనిగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయాలని రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని తెలియజేశారు.



## రాజస్థాన్ ఎంపి నిరంజన్ డ్యాంగితో గంటా అంజిబాబు భేటీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాజస్థాన్ ఎంపి నిరంజన్ డ్యాంగి తో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సెక్రెటరీ గంటా అంజిబాబు ఢిల్లీలో భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలో రాజస్థాన్ ఎంపీ నిరంజన్ డ్యాంగి ని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ దిశ నిర్దేశాలపై గంటా అంజి బాబు చర్చించారు. గతంలో కృష్ణాజిల్లా కి పరిశీలకులుగా నిరంజన్ డ్యాంగి, తాను కలిసి పని చేశామని గంటా అంజి బాబు స్పష్టం చేశారు.

# విజయవాడ నుంచి వెళ్లే హాజీలకు రూ.లక్ష ఆర్థిక సాయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి పవిత్రమైన మక్కా హజ్ యాత్ర కు వెళ్లే ప్రయాణికులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర టిడిపి మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ కోరారు. గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి హజ్‌కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయ న వెల్లడించారు. ఆదాయంతో నిమిత్తం లేకుండా విజ యవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుం దన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం నుండి హజ్‌కి వెళ్లే వారంతా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ముస్లిం సంక్షేమానికి వారి సామాజిక అవసరాల కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరో మారు రుజువు చేసిందని హనీఫ్ ఖాన్ పేర్కొన్నారు.

## చెత్త తొలగించి సురక్షిత బస్సు నిలుపుదల ఏర్పాటు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఈ నెల 16వ తేది మంగళవారం మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రోత్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న మహిళలు, పురుషులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి వెళ్లే సమయంలో రోడ్డుపైనే నిలబడి బస్సులు ఎక్కడం, బస్సులు కూడా రోడ్డుపైనే ఆగడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని గమనించారు. అక్కడ ప్రయాణికులు కూడా సమస్యను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని వచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు డి.ఎస్.పి ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు మరియు మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య వెంటనే స్పందించి, జెసిబిల సహాయంతో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. శుభ్రం చేసిన ప్రదేశంలో ఇకపై చెత్త వేయకుండా స్థానిక ప్రజలకు అక్కడ ఉన్న షాపులు వాళ్లకు అవగాహన కల్పించడంతో పాటు, అక్కడ చెత్త వేయకుండా పలు సూచనలు చేశారు.



## ఆధునాతన టెక్నాలజీతో అధిక దిగుబడులు

దొనకొండ, మేజర్‌న్యూస్: నూతన టెక్నాలజీతో వ్యవసాయ రంగం పొంతలు తొక్కుతుందని రైతులు టెక్నాలజీ ఉపయోగించుకుని సాధించాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ కోరారు. మండలంలోని రామపురం గ్రామంలో ఒక రైతు డ్రోన్ సహాయం తో కంది పంటకు పిచికారి చేస్తున్నడగా దొనకొండ మండలంలో పర్యటన నిమిత్తం అటుగా వెళ్తున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ డ్రోన్ సహాయం తో పురుగు మందు పిచికారీ చేస్తున్న రైతు వద్ద ఆగి స్వయంగా డ్రోన్‌నీ ఆపరేటింగ్ చేసి కంది పంటకు పురుగు మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, సర్పంచ్ ఆదినారాయణ, వెంకటస్వామి, మోడీ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కాట్రాజు నాగరాజు, కామేపల్లి శివ, లక్ష్మీ నారాయణ, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు బడే నాయబ్ రసూల్ అభినందనలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మండలం లోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు యువతకు ఉపాధి కల్పించేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నియమితులవడం నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చినట్లు టిడిపి జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి మంత్రి నారాలోకేష్,అధిష్ఠానం పెద్దల ఆశీస్సులతో జిల్లా టీడీపీ అధ్యక్షుడుగా నియమితులైన ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో జిల్లాలోని సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో టిడిపి మరింత బలోపేతం అవుతుందని తెలిపి జిల్లా టీడీపీ రథసారథి,ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు షేక్ బడే నాయబ్ రసూల్ అన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు సత్కారం



పొదిలి, మేజర్ న్యూస్: పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో బుధవారం పెన్షనర్ల దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాల ప్రాయాన్ని పూర్తి చేసుకున్న విశ్రాంత ఉద్యోగులను కృష్ణారావు ప్రత్యేకంగా గుర్తించి, వారిని ప్రేమపూర్వకంగా సత్కరించారు. వారు శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఉద్వేగానికి లోనై, కృష్ణారావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి నిండు నూరేళుచల్లగా ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఏ. బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్‌వలి. అసోసియేటెడ్ అధ్యక్షులు ఏ. వీరారెడ్డి, కోశాధికారి చిట్టెంశెట్టి సుబ్బారావు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, కె. యలమందరెడ్డి. రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ లక్ష్మయ్య, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విక్రమార్క, పంచాయితీ డిప్యూటీ ఆఫీసర్ జి నాగేశ్వరరావు, పొదిలి, కొనకనమెట్ల, మర్రిపూడి మండలాల విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇంటింటా స్వదేశీ.. ప్రతి ఇంటా స్వదేశీ

### ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌పై గిద్దలూరులో బీజేపీ నాయకుల చర్చ



గిద్దలూరు మేజర్ న్యూస్: గిద్దలూరు పట్టణం బిజెపి అధ్యక్షులుఅప్పిశెట్టి ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో "ఇంటింటా స్వదేశీ – ప్రతి ఇంటా స్వదేశీ" నినాదంతో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రత్యేకంగా చర్చా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ, గిద్దలూరు, కనిగిరి అసెంబ్లీల ఇన్చార్జ్ డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ దేశీయ ఉత్పత్తుల వినియోగం ద్వారా స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమల అభివృద్ధి, స్థానిక వ్యాపారులకు బలం చేకూర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలపై విశదంగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచే కీలక కార్యక్రమమని తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి కుటుంబం స్వదేశీ వస్తువులనే వినియోగించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలో స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు రానున్న రోజుల్లో ఇంటింటా ప్రచారం, వ్యాపారులతో సమావేశాలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు. స్వదేశీ వస్తువులు వినియోగించడం ద్వారా దేశ సంపద దేశంలోనే నిలిచి, భారతదేశం నిజమైన అర్థంలో స్వయం సమృద్ధిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో గిద్దలూరు బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జనార్ధన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామాంజనేయులు, బీజేపీ నాయకులు పోతులూరి, కార్యకర్తలు పాల్గొని ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.

# నమస్తే పథకం ద్వారా వేస్ట్ పెక్కర్ల జీవన ప్రమాణాల మెరుకు కృషి



చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తి మున్సిపాలిటి ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమం గురువారం చీమకుర్తి పట్టణంలోని మండల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం లో భాగంగా నేడు వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. స్వచంద్ర స్టేట్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకునే వారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉపయోగపడే పి.పి.ఈ కిట్ లు ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఎం హేమలత మాట్లాడుతూ ఆధార్ లో లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్ లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అదే విధంగా చూడడం ఈ పథకం యొక్క లక్ష్యం అని తెలిపారు. వేస్ట్ పిక్కర్ల పిల్లలకు ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ సదుపాయం ఈ పథకం ద్వారా పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రకాశం జిల్లా కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరావు, పోస్టల్ సిబ్బంది అనిల్ కుమార్, సర్వేయర్ రవి, మున్సిపల్ సిబ్బంది, వివిధ సచివాలయ సానిటరీ కార్యదర్శిలు, డిబిఆర్ సి ప్రతినిధులు, పాల్గొన్నారు.

## చీమకుర్తిలో గోడపత్రిక ఆవిష్కరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాల యువసేన ఆధ్వర్యంలో మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది పొందుగల చైతన్య అధ్యక్షతన తేది 20వ తేది శనివారం సాయంత్రం 3గంటలకు పొన్నూరు ఐలాండ్ సెంటర్ లో ఉన్న అంబేడ్కర్ గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేస్తున్న మాలల ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని కోరుతూ... చీమకుర్తి వచ్చిన సందర్భంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్ ముందు ఉన్న అంబేడ్కర్ గారి విగ్రహం వద్ద పొన్నూరు మాలల ఆత్మ గౌరవ సభ గోడ పత్రికను ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల సంఘాల జేఏపి వర్కింగ్ ప్రెసిడెంట్ వేమా బాలకోటి అధ్యక్షతన డాక్టర్ చప్పిడి వెంగళరావు మాల యువసేన మరియు దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంగళరావు గారు మాట్లాడుతూ....2029లో జరుగనున్న ఎన్నికల్లలో మాలలు కీలక పాత్ర పోశించే విధంగా, రాష్ట్రంలో అత్యధికంగా వుండే మాలల ఓట్లను మనమే వేసుకునే విధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని మాల సంఘాలను, మాల నాయకులను ఏక తాటి పైకి తీసుకుని వచ్చేందుకు నిర్వహిస్తున్న పొన్నూరు సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య, జిల్లా నాయకులు మట్టిగుంట రామాంజీ. బండెల వెంకటేశ్వర్లు, మాల యువసేన నాయకులు పాలపర్తి సుబ్బారావు, కసుకుర్తి కిరణ్, దక్కుమళ్ళ వర్ధన్ , కంచర్ల చైతన్యలు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాలి

### వ్యవసాయ కార్మిక, సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘాల పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్, రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు పెండ్యాల హనుమంతరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య పిలుపు నిచ్చాయి. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో నాలుగు సంఘాల సంయుక్త సమావేశం నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. అనంతరం నిరసన కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ చట్టం వచ్చాక గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు కొంత మెరుగయ్యాయని, వలసలు పేదరికం కొంతైనా నివారించబడిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలతో పాటు మధ్యతరగతి రైతు కుటుంబాల నుండి కూడా ఈ పనులు చేస్తున్నారని ఫలితంగా గ్రామ ప్రజల జీవితం మెరుగుపడటానికి, ప్రజల కొనుగోలు శక్తికి, దేశ ఆర్థిక అభివృద్ధికి దోహద పడిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గంగవరపు రమేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, పి. శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ సంక్షేమ కింద రూ.2లక్షలు పంపిణీ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: జడ్.పి.హెచ్.ఎస్ ఈత ముక్కల హైస్కూల్లో పిఎస్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఇటీవల రోడ్ యాక్సిడెంట్ లో మరణించిన ముత్తుకుమల్లి సురేష్ బాబు సంతాప సభ హైస్కూలు హెడ్మాస్టర్ చెంచు పున్నయ్య అధ్యక్షతన జరిగింది. యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం 2 లక్షల చెక్కును సంతాప సభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్, వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్‌రెడ్డిలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘంలో సభ్యత్వం తీసుకొని అందులోని కుటుంబ సంక్షేమ పథకం సభ్యుడు అయి ఉండి ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి యుటిఎఫ్ సంఘం తరఫున రెండు లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాత వెంకటేశ్వర్లు, రమణమూర్తి, కె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఎయిడెడ్ టీచర్లకు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ప్రకాశం ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు సీనియారిటీ జాబితా తయారు చేసి మండలాల వారీగా ఎయిడెడ్ ఉపాధ్యాయుల సంఖ్యను జిల్లా విద్యాశాఖ కార్యాలయం గుర్తించిన నేపథ్యంలో అసలు విద్యార్థులు లేని 14 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను, 40 మందిలోపు విద్యార్థులు ఉన్న 42 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు జాబితా రూపొందించి శాశ్వతంగా ఒక స్థానంలో పనిచేసే విధంగా నూతన డీఈవో సివి రేణుక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరి వెంకట్రావు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు

## వాటర్ ట్యాంకులను శుద్ధిచేసి క్లోరినేషన్ చేయాలి




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీ పరిధిలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి నీటిని క్లోరినేషన్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కే.పల్లెపాలెం పంచాయతీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి 15 రోజులకు ఒకసారి అన్ని ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకులను పూర్తిగా శుభ్రపరచాలి. శుభ్రపరిచిన అనంతరం ట్యాంకులను నీటితో నింపి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శ్రీకృష్ణ ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో జి.నాగేశ్వరరావు, డిఎఫ్‌సి ఎస్‌జి పేరయ్య, మాజీ సర్పంచ్ నాయుడు ప్రభు ప్రకాష్, చాపల జాలరాం క్లస్టర్ ఇంచార్జ్, పిన్ని దేవప్రసాద్ మండల తెలుగు యువ అధ్యక్షులు, పిన్ని నరసింహారావు ఎంపీటీసీ, ఎస్.బాలకోటయ్య, టిడిపి విలేజ్ ప్రెసిడెంట్ ఏ.గౌతమ్‌రాజు,కాపు పిడిఓ డాక్టర్ జె.సంపత్ పాల్గొన్నారు.

# భీమా రంగంలో యఫ్‌డిఐ ప్రజలకు నష్టం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలకు నష్టం కలిగించే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడలను ఇన్సూరెన్స్ రంగంలోకి వంద శాతం అనుమతించడాన్ని వ్యతిరేకించాలని ఐ.సి.ఇ.యు నెల్లూరు డివిజన్ ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. భీమా రంగంలో వందశాతం యఫ్‌డిఐ ప్రవేశానికి అనుమతి నిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఒంగోలు బ్రాంచి కమిటి ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు ఎల్ఐసి ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న చట్టాలు ఇన్సూరెన్స్ కంపెనీలలో పెట్టే ప్రజల డబ్బులకు గ్యారంటీ ఉంటుందని అన్నారు. కానీ కొత్త ఇన్సూరెన్స్ బిల్లు అమలు లోకి వస్తే ప్రజల డబ్బులకు భరోసా వుండదన్నారు. కావున ఈ బిల్లును వ్యతిరేకించాలని పిలువు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్, ఎల్ఐసి క్లాస్ వన్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు కె.నాగేశ్వరరావు, యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకాశం జిల్లా కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్, ఎల్ఐసి ఎఐఐ డివిజన్ సహాయ కార్యదర్శి పి.ఆంజనేయులు సంఘీబావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.ఇ.యు బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు యస్.వి.యస్. మల్లిఖార్జున రావు, బి. కేశవరావు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వేటపాలెం యువకుడి ప్రతిభకు జాతీయ గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

ఆరు పతకాలు సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకొ చ్చారు.ఎం.సురేష్ సాధించిన విజయాలు వేటపాలెం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపాయి. 'మన ఊరి యువ కుడు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణం' అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కఠిన శ్రమ, పట్టు దలతో ముందుకు సాగుతున్న ఎం.సురేష్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని పోలీస్ అధికారులు, సహచరులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.




ఢిల్లీలో పార్లమెంట్ హాల్‌లో గృహ, పట్టణవ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు

# స్క్రబ్ టైపాస్‌పై అవగాహన

కనిగిరి,మేజర్‌న్యూస్: స్క్రబ్ టైఫాస్ అవగాహన కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల వసతి గృహం లోని విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హి ఓంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్.మధు సూదన్ రావు మరియు కనిగిరి డిప్యూటి డిఎంహెచ్ ఓ ఏ సృజనా పాల్గొని మాట్లాడుతూ ఈ వ్యాధి ఒరిఎన్టీయా అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక ప్రమాదకరమైన ఆకస్మిక జ్వరం అన్నారు. ఈ బ్యాక్టీరియా మనుషులకు చిన్న ఎర్రటి పురుగులు లార్వా చిగ్గర్ కాటు ద్వారా వస్తుంది. ఇది ఎక్కువగా పొలాలు అడవి ప్రాంతాలు పచ్చిక పొదలు పశువులు ఎక్కువగా ఉండే ప్రాంతాలు లలో ఈ కీట కాలు ఉంటాయి. సాధారణంగా చలికాలం వర్షాకాలంలో ఎక్కువగా ఉంటాయి.మన శరీరంపై చేరి కాటు వేస్తుంది బ్యాక్టీరియా రక్తంలోకి చేరుతుంది వ్యాధి మొదలవుతుంది. వ్యాధి వచ్చిన ఆరు నుండి 21 రోజులలో వ్యాధి లక్షణాలు కనబడతాయి, 102 నుండి 104 డిగ్రీల జ్వరం వస్తుంది.శరీరం నొప్పులు కాళ్లు చేతులు వనగటం చర్మంపై దద్దుర్లు, శ్వాస ఇబ్బంది, లింఫ్ నోట్స్ ఉబ్బటం,దగ్గు కాటు వేసిన ప్రాంతంలో నల్ల మచ్చ పుండు రూపంలో ఉంటుంది, బొజ్జ ఛాతీ తొడలు గ్రోయింగ్ ఎక్కువగా ఉంటుంది, శ్వాస సమస్య మెదడు ఇన్ఫెక్షన్ కిడ్నీ ఫంక్షన్ ఆగిపోవడం లివర్ డ్యామేజీ బీపీ తగ్గిపోవడం మల్టీ ఆర్గాన్స్ దెబ్బ తింటాయి. మనిషి మరణానికి దారి తీయవచ్చు చికిత్స కొరకు డాక్సి సైక్లింగ్ లేదా అజిత్రో మైసిన్ టాబ్లెట్లు వాడవచ్చు. ప్రిన్సిపాల్ జి.శాంత, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ దారుణహత్య

టంగుటూరు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని వడ్డీ పాల ెంలో హెచ్‌డిఎఫ్‌సిలో సెక్యూరి టీగా పనిచేస్తున్న యనమన మంద వెంకట రమణయ్య బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దారు ణంగా కొట్టి చంపి వేసినట్లు సమాచారం. సమాచారం అం దుకున్న ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ, హాజరత్తయ్య, టంగుటూరు ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు, జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను ఇరుగుపొరుగు వారిని అడిగి విషయాలను సేకరించారు. అలాగే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వెంకట రమణయ్య హత్యకు సంబంధించిన విషయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మృతుడు వెంకట రమణయ్య హత్యపై దర్యాప్తు చేసి దోషులను గుర్తించి చట్ట ప్రకారంగా కేసు నమోదు చేసి శిక్షిస్తామని తెలిపారు. మృతుని భార్య ఇది వరకే మృతి చెందినట్లు, కుమార్తె కుమారుడు హైదరాబాదులో ఉన్నట్లు సమాచారం.



## పింఛన్‌దారుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పింఛన్ దారుల సమస్యలు పరిష్కరించాలని మండల ఫన్షనర్స్ కార్యదర్శి ఉద్ద గిరిజాలయ్య గడ్డం మనోహరరావు అన్నారు. గురువారం జాతీయ పింఛన్ల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాన్సీనర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్ద గిరిజాలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మనోహర్‌రావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి వెంటనే అమలు చేయాలని. ఈ కార్యక్రమంలో బద్దిపూడి ఆదాము బలగాని యానాధరావు మెట్టు సాల ఏసుదాసు సుదులగుంట కోటేశ్వరరావు చాపల చిరంజీవి పనమల ఉదయ భాస్కరరావు పాల్గొన్నారు. సీనియర్ సిటిజెన్లు బండార్, రఘు, ఏ. విజయలక్ష్మి, షేక్ అహ్మద్ ముస్తఫా, డి.సుబ్బారావు, కే.సుబ్బారావు, హరిరావు, చాపల వెంకటస్వామి లకుశాల వాళ్లతో సత్కరించారు. భార్య జయమ్మ పేరున జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు.

## కారు- ద్విచక్ర వాహనం ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు



సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండలంలోని కామేపల్లి గ్రామం వద్ద గుంటూరు కర్నూలు రహదారిపై సాయంత్రం 6 గంటలకు సమయంలో ద్విచక్ర వాహనం కారు ఢీకొనగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన తలమాల దావీదు జ్యోతి రామకృష్ణ అనే ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ పట్టాభి రామయ్య వెంటనే స్పందించి ఘటనస్థలికి చేరుకొని బాధితులను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు

## పోలీస్ స్టేషన్‌ను సీఐ తనిఖీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌ను కనిగిరి సీఐ ఉప్పు శ్రీనివాసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, సీడీ ఫైల్స్, స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి అవసరమైన సూచనలు ఇచ్చారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయలని మండలంలోని రౌడీషీటర్‌లను పిలిపించి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.మాధవరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ధైర్య సాహసాలను రెట్టింపు చేసుకున్న నవమి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఆర్ట్స్ కళాశాలలో రెండు రోజులు పాటు జరిగిన స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ ఈవెంట్స్ 50 ప్లస్ లో లాంగ్ జంప్, ట్రిబుల్ జంప్ లలో ఫస్ట్ ప్లేస్ సాధించి,2 గోల్డ్ మెడల్స్ ను, జావలిన్ త్రో లో సెకండ్ ప్లేస్ సాధించి, సిల్వర్ మెడల్ ను తన సొంతం చేసుకున్న గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ క్రీడాకారిణి లాం నవమి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్ననాటి నుండే నాకు క్రీడలపై ఆసక్తి ఉండని, చదువుకుంటూ మరో ప్రక్క ఆటలపై ప్రత్యేక దృష్టి పెట్టానని తెలిపారు. ఒకప్రక్క కుటుంబాన్ని చూసుకుంటూ, కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించుకొని, ఎంతో కఠోర శ్రమ చేసి ఈ మెడల్స్ సాధించటం నాకు చాలా



సంతోషంగా ఉందని అన్నారు.మహిళగా క్రీడల్లో పాల్గొన్న నాటి నుండి ఎన్నో అవమానాలు అపనిందలను ఎదుర్కొన్నానని, పట్టుదలతో సాధించలేనిది, ఏదీ లేదని గ్రహించి దేనినీ లెక్కచేయకుండా నేను ఎంచుకున్న మార్గంలో ముందుకు వెళ్లానని తెలిపారు.ఈ మెడల్స్ సాధించటం వెనుక నాకు శిక్షణ ఇచ్చిన గురువు శివాజీ, నా తల్లిదండ్రులు, నా కుటుంబ సభ్యులు ప్రోత్సాహం ఉందని, వారి అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. భారతదేశం తరపున క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించాలని కోరిక నాలో ఉందని, ప్రభుత్వం తరపున నాకు సహకారం అందిస్తే మరిన్ని మెడల్స్ సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈమె క్రీడల్లోనే కాదు సంఘ సేవలోను అంగన్వాడి డ్వాక్రా సాధికారిక సంస్థ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా కూడా కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు గుంటూరు పశ్చిమ నియోజక వర్గం 23వ డివిజన్లో ఆమెకు సన్మానం చేశారు.



## అధునాతన టెక్నాలజీతో అధిక దిగుబడులు

◆ డాక్టర్ లలిత్ సాగర్

దొనకొండ, మేజర్‌న్యూస్: నూతన టెక్నాలజీతో వ్యవసాయ రంగం పొంతలు తొక్కుతుందని రైతులు టెక్నాలజీ ఉపయోగించుకుని సాధించాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. మండలంలోని రామపురం గ్రామం లో ఒక రైతు డ్రోన్ సహాయం తో కంది పంటకు పిచికారి చేస్తున్నడగా.... దొనకొండ మండలం లో పర్యటన నిమిత్తం అటుగా వెళ్తున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ డ్రోన్ సహాయం తో పురుగు మందు పిచికారీ చేస్తున్న రైతు వద్ద ఆగి... స్వయంగా డ్రోన్ నీ ఆపరేటింగ్ చేసి కంది పంటకు పురుగు మందు పిచికారీ చేసారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, సర్పంచ్ ఆదినారాయణ, వెంకటస్వామి, మోడీ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కాట్రాజు నాగరాజు, కామేపల్లి శివ, లక్ష్మీ నారాయణ, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కార్మిక సంఘం నిరసన


సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరులో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో తీసుకొచ్చిన కొత్తచట్టం జీవో 197 ను రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా కొత్త చట్టం జీవో కాపీలను దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు అన్నవరపు శేషారావు, సుదర్శి నరసింహం, జంగాల వెంకటేశ్వర్లు, బుర్రి హరిబాబు, సామ్యేలు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుచరణీయం





రేపల్లె, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇస్తూ ఎన్నో బోధనలు చేశారని క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు అనుచరణీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక డి ఆర్ డి ఓ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ యేసుక్రీస్తు రక్షకుడని తమను రక్షిస్తాడని విశ్వాసుల ప్రగాఢమైన నమ్మకం అన్నారు. మనిషి స్వచ్ఛమైన మనసు కలిగి ఉండి, సేవాగుణం అలవర్చుకో వాలన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇస్తూ ఎన్నో బోధనలు చేశారని క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు అనుచరణీ యమన్నారు. ఏపీఎం గోపీచంద్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే యేసు క్రీస్తును ఆరాధించడం అన్నారు. ఏడాదిలో ఒక్క రోజే క్రిస్మస్ కాదని, యేసుప్రభువును గుండెల్లో, ఇంటిలో చేర్చుకునే వారికి ప్రతిరోజు క్రిస్మస్ అన్నారు. కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ప్రసాదు వెలుగు ప్రాజెక్ట్ సీసీలు లు పూర్ణ, సోమేశ్వరి, ఆనంద్ నూరన్నిసా, అకౌంటెంట్ ప్రసన్న మండలం యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన గోగన ఆదిశేషు

బాపట్ల, మేజర్‌న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం దగ్గర జరుగుతున్న జనవాణి కార్యక్రమంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు. సందర్భంగా ఆయనకు దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. కలిసిన వారిలో జనసైనికులు రఘు కిరణ్ టిడిపి దివ్యాంగుల నాయకుడు పాత్రు బాల సుందర్.

## ఏబివిపి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణంలో ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగనున్న అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, యువత, విద్యావేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసే అదృష్టం తనకు దక్కిందని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, విద్యార్థుల్లో దేశ భక్తి, జాతీయత, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో ఈ మహాసభలు జరుగుతుండటం గర్వకారణమని, జిల్లా ప్రజలు, విద్యాసంస్థలు, విద్యార్థులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారని, ఇది ప్రకాశం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందన్నారు.

## నూతన సంవత్సరం నుంచే స్వచ్ఛత బాటలోకి గ్రామాలు



పామూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ పంచాయితీ లక్ష్యాన్ని సాధించాలంటే నూతన సంవత్సరం మొదటి రోజు నుంచే ప్రతి గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేసి సంపద కేంద్రాలకు తరలించాల్సిందేనని జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసరావు అన్నారు.గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధికారులు, పంచాయితీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సంపద కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేయాలన్నారు. తడి-పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతను పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది భుజాన వేసుకోవాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచే గ్రామాలకు వెళ్లి చెత్త వేర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు ఒక సిబ్బంది చొప్పున ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛత విధానాన్ని వివరించాలని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి పంచాయితీలకు సొంత ఆదాయాలు కీలకమని ఇంటి పన్నులు, నీటి పన్నులు 100 శాతం వసూలు చేయాల్సిందేనని హెచ్చరించారు. స్వర్ణ పంచాయితీ పోర్టల్ ద్వారానే ఇంటి పన్నుల వసూలు జరగాలని సూచించారు. చిలంకూరు-దూబగుంట కార్యదర్శులకు శభాష్ ఇంటి పన్నుల వసూలులో చిలంకూరు పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్, దూబగుంట పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు అత్యుత్తమంగా పనిచేశారని జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీడీవో బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవోలు సుందరరావు, హజరత్ అలీతో పాటు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కోటి సంతకాల పత్రాల ర్యాలీలో కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో సేకరించిన కోటి నాలుగు లక్షల పదిహేడు వేల సంతకాల సేకరించిన ఆపత్రాలను రాష్ట్ర గవర్నర్ కు సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం తాడేపల్లి లోని వైసీపీ కేంద్రకార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, రీజనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులు, జిల్లాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, జిల్లా పార్టీ అధక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర నమూనాలను ప్రదర్శనకు తీసుకువచ్చి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం 9:30 గంటలకు మండల విద్యా శాఖాధికారి బి.మస్తాన్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యాంప్రసన్నతాంజలి, రామచంద్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మహంతు నాయక్, ఇతర ఉపాధ్యాయ బృందం కలిసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు మొత్తం ఏడు ఉప అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఉదయం అన్ని ప్రదర్శనలు విద్యార్థుల సందర్శనకు ఏర్పాటు చేయగా, మధ్యాహ్నం న్యాయ నిర్ణేతలు ప్రాజెక్టులను ప్రత్యేకంగా పరిశీలించారు. న్యాయ నిర్ణేతలుగా ఎం.వర్ధన్, సి.హెచ్.కాశీరాములు, జి. శ్యాంసుందర్, కోటపాటి శ్రీనివాసులు వ్యవహరించారు. మొత్తం ఏడు ఉపాంశాల పేరిట ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన 14 మంది విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. మండలంలోని మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో జడ్పిహెచ్ఎస్ చిన్నదోర్నాల విద్యార్థి గోపీనాథ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని సన్మానించిన షంషీర్ అలీబేగ్



మార్కాపురం, మేజర్ న్యూస్: తాడేపల్లిలోని వైస్సార్సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డిని వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పురపాలక సంఘ మాజీ చైర్మన్ బాలమురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాలు పరిశీలించిన ఎరిక్షన్‌బాబు





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల కేంద్రంలో నిర్మాణం పూర్తైన ప్రభుత్వ భవనాలను యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు గురువారం పరిశీలించారు. స్త్రీ శక్తి భవనం, బాలికల వసతి గృహం, కస్తూరిబా గాంధీ ఇంటర్మీడియట్ నూతన భవనాల స్థితిగతులను ఆయన గురువారం ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ బాలికల వసతి గృహం ఇంకా పూర్తిగా సిద్ధం కాకుండానే ప్రారంభానికి నోచుకొని బాలికల హాస్టల్ అని సాక్షి పత్రికలో అబద్ధపు రాతలు రాయడం బాధాకర మన్నారు. ప్రస్తుతం వసతి గృహానికి ప్రహరీ గోడ లేకపోవడంతో బాలికల భద్రతకు ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్టిమేషన్ తయారు చేసి అత్య వసరంగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్త్రీ శక్తి భవనానికి అవసరమైన డ్రిల్స్ ఏర్పాటు చేయాలని, కేజీబీవీ నూతన భవనంలో ఫ్లోరింగ్ పనులు పూర్తిగా ముగి సిన అనంతరం మంత్రి చేతుల మీదుగా అధికారిక ఈ మూడు భవనాల ప్రారంభో త్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం మహిళా సాధికారత, బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, అన్ని భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతులు పూర్తయ్యాకే భవనాలను వినియోగంలోకి తీసుకువస్తామని ఇంచార్జ్ స్పష్టం చేశారు.పరిశీలన విచ్చేసిన ఎరిక్షన్ బాబు కు తహసిల్దార్ కె వెంకటేశ్వరావు, ఇంచార్జ్ ఎంపీడీవో మరియదాసు, విద్యాశాఖ అధి కారులు భాస్కరరావు, ఇందిరా ప్రసాద్, ఏపీఎం వెంకటయ్య, ఏపిఓ మోషే ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, గజ్వల్లీ భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్, మేడికొండ లక్ష్మణరావు,వెంగయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మి చొరవతో ప్రజలకు తప్పిన ఇక్కట్లు

### ఏళ్ల తరబడి సమస్యకు పరిష్కారం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో పరిష్కారం దక్కింది. మారెళ్ళ జమ్మలమడక మధ్యలో గల ఈదర వాగు వలన వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండే వాళ్ళు. వర్షాకాలం లో మారెళ్ళ జమ్మలమడక రహదారిలో రాకపోకలు కూడా నిలిచిపోయాయి రైతుల తమ పొలాలకు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతుండేవాళ్ళు తుఫాన్ సమయాల్లో రోజులు పాటు వాగు దాటడానికి వీలుండేది కాదు ఆయా గ్రామాల ప్రజలు సమస్యను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఈ దరవాగుపై నూతన చాప్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈదర వాగు వల్ల ఏళ్ల తరబడి మారెళ్ళ జమ్మలమడక వాసులు పడ్డ ఇక్కట్లకు త్వరలోనే ముగింపు కలగనుంది డాక్టర్ లక్ష్మి చొరవతో కృషితో మారెళ్ళ జమ్మలమడక గ్రామాల మధ్య గల వాగుపై నూతనచాప్ట నిర్మాణానికి ప్రభుత్వం 28 లక్షలు రూపాయలు మంజూరు చేసింది. ఆ చాప్ట నిర్మాణానికి అధికారులు టెండర్లు పిలుస్తున్నారు. మారెళ్ళ జమ్మలమడక గ్రామాల ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు సమస్యను పరిష్కరించిన డాక్టర్ లక్ష్మికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కాపురం జిల్లా ప్రకటనపై సంబరాలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంపై పశ్చిమ ప్రకాశంప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తర్లుపాడు మండలం బుడ్డపల్లి గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయకులు నంద్యాల కాశయ్య ఆధ్వ ర్యంలో ఘనంగా కృతజ్ఞతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కాపురం నియోజకవర్గ పోల్, మేనేజ్‌మెంట్ ఇంచార్జ్, కందుల రామిరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలకాలంగా ఈప్రాంత ప్రజలుఎదురుచూస్తున్న జిల్లా కల నెరవేరిందని, దీనివల్ల వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో టిడిపిమండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు, క్లస్టర్ ఇంచార్జ్ పుచ్చనూతల గోపినాథ్ చౌదరి, టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, టిడిపి మండల నాయకులు ఈర్ల వెంకటయ్య, నంబుల లక్ష్మయ్య, కందులచిట్టిబాబు, వెన్నా వెంకటరెడ్డితో పాటు పెద్దసంఖ్యలో గ్రామస్తులు, పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించాలి

### యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా ప్రతి ఇంటిలో సమచారాన్ని సేకరించాలి

### సచివాలయ సిబ్బందికి కార్పొరేషన్ కమిషనర్ ఆదేశం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని, అందులో భాగంగా గురువారం నుంచి నగరంలో నిర్వహించే యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా నగరంలో ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని పలు సచివాలయాల పరిధిలో పనిచేసే వివిధ రకాల సెక్రటరీలకు యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి గురువారం స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రాముఖ్యత, డేటా సేకరణ విధానం, సాంకేతిక అంశాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈసర్వేను పారదర్శకంగా చేపట్టడం ద్వారా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ అర్హులకు చేర్చవచ్చని తెలిపారు. ప్రతి సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని ఇళ్లను సందర్శించి, ప్రతి ఇంటిని సుమారు 30నుంచి 40నిమిషాలు సమగ్రంగా పరిశీలించి సర్వే పూర్తి చేయాల్సి ఉంటు ందని వివరించారు. గురువారం నుంచే ఈ సర్వేను ప్రారంభించి సర్వే వవరా లను 'యుఎఫ్ఎస్ యాప్'లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమం లో కార్పొరేషన్ ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.





## ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఒంగోలు నగర మేయర్, కమిషనర్ పిలుపు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణాన్ని కాపాడాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను నివారించాలని నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల ప్రకారం ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో పనిచేసే శానిటరీ, అమినిటీ, వెల్ఫేర్ సెక్రటరీలకు ఒక్కరోజు సామర్థ్యాల పెంపపై శిక్షణ కార్యక్రమము స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో పలు విషయాలు నేర్చుకోవాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఒంగోలును స్వచ్ఛ ఒంగోలుగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారి ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు వారికి అందించాలని కోరారు. స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలుగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి, పొడి, హానికర ప్లాస్టిక్ వేస్ట్ మరియు ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డుల్లో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. యంయస్‌డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యంయఎస్ డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ కె శ్రీనివాస్, హరీష్‌లు పాల్గొని శిక్షణ ఇచ్చారు. పురపాలక ప్రజలలో మార్పు రావాలంటే ముందు గా మన ప్రవర్తనలో మార్పు రావాలని కమీషనర్ సిబ్బందికి తెలియజేయజేశారు. ప్లాస్టిక్ నివారణపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించడానికి చిహ్నంగా మేయర్, కమిషనర్‌ల చేతుల మీదుగా ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయం లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి స్టీల్ వాటిర్ బాటిల్స్ అందజేశారు. అంతరం ప్లాస్టిక్ నివారణకు సంబంధించి 'నో ప్లాస్టిక్-మోర్ లైఫ్' అనే ప్రచార పత్రాలను మేయర్, కమిషనర్‌లు ఆవిష్కరించారు.

## క్విస్‌లో హోరాహోరీగా జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

### – మొదటి బహుమతి సెయింటాన్స్ చీరాల, రెండో బహుమతి సాధించిన క్విస్ కళాశాల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలకు చెందిన 14 జట్లు పోటీల్లో పాల్గొన్నాయని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. విద్యతో పాటు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ పోటీలు నిర్వహించినట్లు తెలియజేశారు. కాగా 14జట్ల మధ్య మొదటి నుంచి పోటీ హెూరాహెూరీగా సాగింది. ఫైనల్స్ లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు, చీరాల సెయింటాన్స్ ఇంజనీరింగ్ కళాశాల జట్లు పోటీ పడ్డాయి. హెూరాహెూరీగా గట్టిపోటీ నెలకొన్న ఫైనల్స్ లో సెయింటాన్స్ జట్టు విజయం సాధించింది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు రెండో బహుమతి సాధించగా... పేస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు మూడో బహుమతి సాధించినట్లు క్రీడావిభాగం తెలియజేసింది. గెలుపొందిన జట్లకి క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు ట్రోఫీ, నగదుబహుమతి, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన టీమ్ లకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, క్రీడావిభాగాధిపతి డాక్టర్ కోటేశ్వరరావు, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల స్పోర్ట్స్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణన్ పర్యవేక్షించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వం విరమించుకోవాలి: సిపిఐ



బాపట్ల, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందని, జీవో నెంబర్ 590 17 18 లు రద్దు చేయాలి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరచూరి రాజేంద్ర బాబు సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ నూతన వైద్య కళాశాలలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. రాష్ట్రంలో పది నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నెంబర్ 59 ని జారీ చేయడం సరికాదని అన్నారు సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం మదనపల్లి ఆదోని పులివెందుల పెనుగొండ పాలకొల్లు అమలాపురం నర్సీపట్నం బాపట్ల పార్వతిపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి భక్తుల శామ్యూల్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిజిలి బాబు సిపిఐ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరావు డి హెచ్ నాయకులు నాగేశ్వరరావు ముత్తిరెడ్డి శ్రీనివాసులు కరిమల తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థాన భూముల సర్వేలో తహసీల్దార్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవస్థాన భూములు ఆక్రమణకు గురయ్యాయని దేవాదాయ శాఖ అధికారులు భూములను సర్వే చేయించి దేవాదాయ శాఖకు అప్పజెప్పాలని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు కు దరఖాస్తు చేసుకోగా గురువారం నిజాంపట్నం మరియు గోకర్ణ మఠం గ్రామాలలో ఉన్న శివాలయాల దేవస్థానం భూములను తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు సందర్శించి పరిశీలించారు. దేవస్థానం కు సంబంధించిన భూములు సర్వే చేయించి ఎండోమెంట్ అధికారులకు అప్పగించారు. ఆయన వెంట దేవస్థాన కార్య నిర్వహణ అధికారి తులసీదాస్, వీఆర్వోలు జ్యోతి, స్వాతి, సామ్యూల్ జాన్, సర్వేర్, పూజారి శర్మ, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.



## సురక్షిత ప్రయాణమే లక్ష్యం: డిపిటిఓ

కనిగిరి, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గురువారం ప్రకాశం జిల్లా రవాణా శాఖ అధికారి సత్యనారాయణ విద్యార్థులతో కలిసి ఆర్‌టీసీ బస్సులో ఇర్లపాడు లక్ష్మక్క పల్లి, లింగన్న పాలెం వెళ్లి అక్కడనుండి తిరుగుప్రయాణంలో బొడ్లగూడూరు బోడవాడ వరకు విద్యార్థులతో ప్రయాణం చేసి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నియమాలు వంటి అంశాలపై వివరించారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలగడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల లభ్యత, సమయపాలన, భద్రత వంటి అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం అంది స్తున్న రాయితీలతో బాగా చదువుకొని చిన్న వయస్సులోనే భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలిపారు. బస్సులో ప్రయాణించే సమయంలో క్రమశిక్షణ పాటించాలని డ్రైవర్‌కు కండక్టర్ కు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిం చకూడదని సూచించారు. అలాగే భావి భారత పౌరులైన విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు దించేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకోవాలని డ్రైవరు కండక్టర్‌కు సూచించారు. విద్యార్థుల కు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో, ప్రభుత్వ పథకాలను వారికి చేరవే యడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.

## సభ్యులకు ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన



అద్దంకి, మేజర్‌న్యూస్: సభ్యులు చెల్లించే ఆర్థిక లావాదేవీలు పట్ల క్రమశిక్షణ ఉండేలా చూడాలని ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు అన్నారు. స్థానిక మండల వెలుగు కార్యాలయంలో గురువారం అద్దంకి, పంగులూరు మండలాలకు చెందిన గ్రామ సంఘ సహాయకులకు మన డబ్బులు – మన లెక్కలు, లోకోస్, ఎం బి కె 2.0 కార్యక్రమాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ సంఘం సమావేశాలకు సంబంధించిన జియో టాగింగ్ ప్రకారం ఆయా ప్రదేశాలలో నిర్వహించడం ప్రధానమన్నారు. ప్రతి మహిళ ముఖ చిత్రం ఆధారంగా అటెండన్స్ తీసుకొని లావా దేవీలు చేపట్టాలని తెలిపారు. మహిళలు పొందే అన్ని రకాల రుణాలు, తిరిగి చెల్లింపు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వి ఓ ఏ లకు మూడేళ్ళ కాల పరిమితిని తొలగించడం శుభపరిణామం అన్నారు. రాబోయే కాలంలో ఆన్లైన్ పనులను సులభతరమైన పద్ధతి లో చేసేలా అందుకు అవసరమైన 5 జి సెల్ ఫోన్లను ఇచ్చేందుకు సెర్ప్ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం లీగల్ కో ఆర్డినేటర్ విజయభాస్కర్ మన డబ్బులు – మన లెక్కలు , లోకోస్ యాప్ ల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జె పంగులూరు ఏ పి ఎం కోటేశ్వరరావు, ఆయా మండలాల సీసీలు విజయరాణి, బ్రహ్మయ్య, వెంకయ్య, యేసయ్య, అకౌంటెంట్ లు శ్యామల, అనూష, గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని అడవులదీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి పాఠశాలల విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో మండలములోని 8 ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 40 సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓలు ఆర్. శోభా చంద్ జి. శేషు గోపాలం పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించి విద్యార్థులతో వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు ప్రయోగాలు నిర్వహించి భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాలలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, మండల సైన్స్ కోఆర్డినేటర్ పీవీ .శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు పి. కుమార్ స్వామి, కే. బాబురావు, కె .కళ్యాణి,సురేష్ ,షేక్ రేష్మ, గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, మోర్ల బాబురావు, ఎం. భాగ్యలక్ష్మి ,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం: అనూరాధ



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజాన్ని తోడ్పడాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనురాధ అన్నారు. గురువారం చుండూరు మండలం మండూరు గ్రామంలో శ్రీ అరవింద సేవా సమితి అధ్యక్షుడు ముందంగి ప్రభుదాస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనూ రాధ మాట్లాడుతూ శ్రీ అరవింద సేవా సమితి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి పేదలకు నిత్యావసరాలు తదితర సామాన్లు అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వంద మంది మహిళలకు చీరలు,వందమందికి బియ్యం,మరో వంద మందికి రగ్గులు అనురాధ చేతుల మీదుగా అందించారు. అనంతరం 400 మందికి భోజన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నంగి హైజాక్ ట్రస్టు నిర్వాహకులు మున్నంగి క్రాంతి, జనసేన నాయకులు కే విజయ్,నియోజకవర్గ నాయకులు సోమరవుతు బ్రహ్మం,మరియు జనసేన నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పెద్ద శివాలయానికి ఫ్యాన్లు అందజేత

బాపట్ల, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని సోమేశ్వర స్వామి దేవస్థానం (పెద్ద శివాలయం) కు ఉచితంగా ఫ్యాన్లు బహుకరించారు సందర్భంగా గురువారం అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూఈరోజు శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం (పెద్ద శివాలయం)లో రాత్రిపూట నిద్రలు చేయటానికి వచ్చిన వారికి దోమలతో ఇబ్బంది పడుతున్నారు అని దేవస్థానం చైర్మన్ రామ సుబ్బారావు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారికి తెలుపగా రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ వారి సౌజన్యంతో దేవస్థానమునకు ఉచితముగా ఫ్యాన్లను అందించటం జరిగింది, రోటరీ క్లబ్ ఎప్పుడు కూడా ప్రజా సేవ చేయటంలో ముందుంటుందని అని ఆయన అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, దేవస్థానం కమిటీ చైర్మన్ బుర్లె రామ సుబ్బారావు, సీనియర్ రోటరీ సభ్యులు ఉపేంద్ర గుప్తా, జే వి కృష్ణారావు, సుధీర్ కుమార్ దేవస్థానం పూజారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేటపాలెం స్టేషన్‌లో దివ్యాంగుల దినోత్సవం



వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీ య దివ్యాంగుల దినోత్సవాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం ఎస్సై పెను మాల జనార్ధన్ మాట్లాడుతూ దివ్యాం గులు ఎవరికీ తీసిపోరని, సమాజంలో వారికి సమాన హక్కులు, అవకాశాలు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై జనార్ధన్ కేక్ కట్ చేసి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కేక్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇరుపని వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి రమేష్, సాలెహే, రవితేజ, అనిల్ నాయుడు, కృపారావు, మందారపు బసవమ్మ, కే. అవ్వమ్మ, భాస్కర్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలపై తనిఖీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి,కొరిశపాడులోని ఎరు వుల దుకాణాలు పై వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పోస్ మిషన్ లో వాస్తవ నిల్వ లు సరి చూసుకోవాలని మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.సుదర్శన రాజు తెలిపారు. రైతులకు అమ్మిన ప్రతి ఎరువులు ఈ పోస్ మిషన్ లో నమోదు చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి ఎరువులు జిల్లాకు రావని తెలిపారు. రెండు మండలాల్లో ఈ పోస్ మిషన్ కి మరియు వాస్తవ నిల్వలు కి సరిపోయాయి అని తెలిపారు. తనిఖీ లలో అద్దంకి మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, కొరిశపాడు వ్యవసాయాధికారి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు వైదనలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వైదన గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారు. ముందుగా ఉదయం 10:30గం.లకు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ, 11గం.లకు నూతనంగా ఆధునీకరించిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ప్రారంభోత్సవం, 11:30గం.లకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహారిగోడ, సిసి రోడ్లు ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 12గం.లకు నూతనంగా నిర్మించిన ముస్లిం షాదీఖాన ప్రారంభోత్సవం కార్యక్రమంలో వారు హాజరవుతారన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్ : చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామకృష్ణ తెలియజేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో పారిశ్రామికవేత్తలు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సదస్సులో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు పిఎంఈజీ రుణం,పీఎంఎఫ్ఈ రుణం, పొందాలంటే ఉద్యమ ఆధార్ నమోదు కావాలన్నారు దీని ద్వారా బ్యాంకు రుణాలు పొంది సబ్సిడీ వినియోగించుకోవచ్చని సూచించారు, పరిశ్రమ శాఖ ద్వారా కోటి రూపాయల వరకు రుణం అందించేందుకు సహకరిస్తామని అదేవిధంగా ముద్ర రుణాలు కూడా పొందవచ్చు అని తెలియజేశారు ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఐపీఓ సురేంద్ర,ఏపిఎం శోభన్,ఎమ్మెస్ ఏం యు లబ్ధిదారులు ఉన్నారు.



## మణికేశ్వరంలో పర్యటించిన ప్రాజెక్టు అధికారులు

అద్దంకి , మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామమైన మణికేశ్వరంలో గురువారం ప్రాజెక్టు అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అరుణ, సర్వేయర్ కోటంరాజు పర్యటించారు,నివేశ స్థలాలు ఎందరికి రావాలి,పునరావాస కాలనీలో మౌలిక వసతులు తదితర అంశాలపై నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గం వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని,అలానే ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కొంతమందికి నివేశస్థలాలు కేటాయింపు జరిగి ఇళ్ళ పట్టాల పంపిణీ చేయలేదని. భూసేకరణ పనులు వేగవంతం చేసి, ముంపు కు గురైన నిర్వాసితులు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బడావలి, మేకల ఆదినారాయణ, మాథ్యూస్, అబ్రహం, సుధా, ఫకీర్,కాలేషా, ప్రకాష్, విఆర్ఓ ధారవి తదితరులు ఉన్నారు.



## స్కూలుకు వెళ్లే పిల్లలపై కుక్క స్వైరవిహారం

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎనిమిదో వార్డుకు చెందిన అజిత్ కుమార్,రోహిత్, హర్ష,రిచిత,పూజిత సాయి, చరణ్,నాగబాబు,ప్రేమ లు ఉదయం సమయంలో స్కూలుకు వెళ్లడానికి రహదారిపైకి వస్తుండగా ఒక్కసారిగా కుక్క వీరిపై 8 మంది విద్యార్థులను గాయపరిచింది పిల్లల అరుపులు విన్న పెద్దలు వచ్చి ఆ కుక్కను తరిమి పిల్లలను వెంటనే ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. ప్రమాద పరిస్థితిని తెలుసుకున్న వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ పృథ్వి గణేష్ వెంటనే స్పందించి వాక్సిన్ వైద్యం అందించి మిగతా వాక్సిన్ తారీకులు తెలిపి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు . వాక్సిన్ తో పాటు అదనంగా ఆంటీ రేబీస్ సీరమ్ (ఇమ్యూనోగ్లోబిలిన్) ఇంజక్షన్ అందజేసి ఎలాంటి అనుమానాలు ఉన్న పిల్లలను వెంటనే వైద్యశాలకు తీసుకురావాలని తల్లిదండ్రులకు డాక్టర్ పృధ్వి గణేష్ సూచించారు.



# తొలగించిన విగ్రహాలను యథాస్థానాల్లో నిలపండి: అన్నం



బాపట్ల, మేజర్‌న్యూస్: తొలగించిన విగ్రహాలను యధా స్థానంలో ఏర్పాటు చేయాలి ఏకపక్ష ధోరణికి విముక్తి పలకాలిమహనీయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణాన్ని ప్రజామోదంతో అభివృద్ధి పరచాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ చెప్పారు. గురువారం బాపట్ల పట్టణంలోని వివిధ సమస్యలపై ఆయన మున్సిపల్ కమిషనర్ తో భేటీ అయ్యి వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. పట్టణంలో మాస్టర్ ప్లాన్ పై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని శిఖరం వారి వీధిని మాస్టర్ ప్లాన్ లో చేర్చకపోవడం వల్ల జరిగే నష్టాన్ని వివరించారు. పర్యాటక రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న వేళ పాండురంగాపురం సముద్రతరానికి ప్రధాన రహదారిగా శిఖరం వారి వీధి నిలుస్తుందని అటువంటి రహదారిని మాస్టర్ ప్లాన్ లో చేర్చి సూర్యలంక రహదారికి దీటుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయాలి బాపట్ల పట్టణంలో రహదారుల వెడల్పు కార్యక్రమంలో భాగంగా తొలగించిన విగ్రహాలను తిరిగి యధా స్థానంలో ప్రతిష్టించాలని ఆయన కమీషనర్ ను కోరారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను రాజకీయ నేతలుగా చూడకుండా వారికి ఉన్న ప్రజాధరణను దృష్టిలో ఉంచుకొని తిరిగి ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో విగ్రహాలు తొలగించే సమయంలో అప్పుడు ఉన్న కమిషనర్ విగ్రహాలు అభివృద్ధి అనంతరం అదే స్థానంలో ఏర్పాటు చేస్తామని ముందుగానే ప్రకటించి వాటిని తొలగించడం జరిగిందని గత కమిషనర్ ఆదేశాలను ప్రస్తుత కమిషనర్ ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. చెత్త ను తరలించే ట్రాక్టర్ల వద్ద విగ్రహాల ఉంచడంపై ఆగ్రహం వ్యక్తపరిచిన అన్నం పట్టణంలో తొలగించిన విగ్రహాలను మునిసిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయం వద్ద చెత్త ట్రాక్టర్లు నిలిపే ప్రదేశంలో ఉంచడంపై అన్నం సతీష్ ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను ఇటువంటి ప్రదేశంలో ఉంచటం సరైన పద్ధతి కాదని మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోవాలని సూచించారు. ఆయన వెంట బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ కొండారెడ్డి అనిల్ కుమార్ కుట్ర రామకృష్ణ బోర్ల రత్తయ్య మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైపాస్‌పై అవగాహన



కనిగిరి,మేజర్‌న్యూస్: స్క్రబ్ టైఫాస్ అవగాహన కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల వసతి గృహం లోని విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హి ఓంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్.మధు సూదన్ రావు మరియు కనిగిరి డిప్యూటి డిఎంహెచ్ ఓ ఏ సృజనా పాల్గొని మాట్లాడుతూ ఈ వ్యాధి ఒరిఎన్టీయా అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఒక ప్రమాదకరమైన ఆకస్మిక జ్వరం అన్నారు. ఈ బ్యాక్టీరియా మనుషులకు చిన్న ఎర్రటి పురుగులు లార్వా చిగ్గర్ కాటు ద్వారా వస్తుంది. ఇది ఎక్కువగా పొలాలు అడవి ప్రాంతాలు పచ్చిక పొదలు పశు వులు ఎక్కువగా ఉండే ప్రాంతాలు లలో ఈ కీట కాలు ఉంటాయి. సాధారణంగా చలికాలం వర్షాకాలంలో ఎక్కువగా ఉంటాయి. మన శరీరంపై చేరి కాటు వేస్తుంది బ్యాక్టీరియా రక్తంలోకి చేరుతుంది వ్యాధి మొదలవుతుంది. వ్యాధి వచ్చిన ఆరు నుండి 21 రోజులలో వ్యాధి లక్షణాలు కనబడతాయి, 102 నుండి 104 డిగ్రీల జ్వరం వస్తుంది. శరీరం నొప్పులు కాళ్లు చేతులు వనగటం చర్మంపై దద్దుర్లు , శ్వాస ఇబ్బంది, లింఫ్ నోట్స్ ఉబ్బటం,దగ్గు కాటు వేసిన ప్రాంతంలో నల్ల మచ్చ పుండు రూపంలో ఉంటుంది, బొజ్జ ఛాతీ తొడలు గ్రోయింగ్ ఎక్కువగా ఉంటుంది, శ్వాస సమస్య మెదడు ఇన్ఫెక్షన్ కిడ్నీ ఫంక్షన్ ఆగిపోవడం లివర్ డ్యామేజీ బీపీ తగ్గిపోవడం మల్టీ ఆర్గాన్స్ దెబ్బ తింటాయి. మనిషి మరణానికి దారి తీయవచ్చు చికిత్స కొరకు డాక్సి సైక్లింగ్ లేదా అజిత్రో మైసిన్ టాబ్లెట్లు వాడవచ్చు. ప్రిన్సిపాల్ జి.శాంత, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమం గురించి శిక్షణ కార్యక్రమం ను గురువారం నిర్వహించారు. కార్యక్రమమునకు ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పి లు,ఏ డబ్ల్యూ, ఆశ కార్యకర్తలు హాజరయ్యారు. ఈనెల 21 వ తేదీన నిర్వహించబడు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంకు సంబంధించి వెల్లటూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పల్స్ పోలియో కార్యక్రమమునకు సంబంధించిన నినాదాలు చేస్తూ వెల్లటూరు బస్టాండ్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆది వారం నిర్వహించే ఈ కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ చైతన్య మరియు వైద్యులు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వ ఉపాధ్యాయుల నిరసన




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బాపట్ల కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (UTF) బాపట్ల జిల్లా ఆధ్వ ర్యంలో జరిగిన నిరసనలో 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు సందర్భంగా ఉపాధ్యాయులు తమ న్యాయమైన డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (TET) అంశంపై సుప్రీంకో ర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయా లని రెగ్యులర్ ఉపాధ్యాయులను TETనుంచి మినహా యించాలని డిమాండ్ చేశారు అలాగే ఉపాధ్యా యులకు అప్పగిస్తున్న నాన్ టీచింగ్ విధులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు ఇదే విధంగా ఎస్ ఎస్ సి 100 డేస్ యాక్షన్ ప్లాన్‌ను సెలవుల నుంచి మినహాయించాలని బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒంటరి ఉపాధ్యా యులకు సెలవులు ఓహెచ్ అనుమ తులు మం జూరు లో ప్రధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశా రు. UTF బాపట్ల జిల్లా కార్యదర్శి వినయ్ కుమా ర్ నాయకత్వంలో నిర్వహించారు ఉపా ధ్యాయు ల డిమాండ్లను ప్రభుత్వం సానుకూ లం గా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరారు.

## సెక్యూరిటీ గార్డ్ దారుణహత్య



టంగుటూరు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని వడ్డీ పాలెంలో హెచ్‌డిఎఫ్‌సిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న యనమన మంద వెంకట రమణయ్య బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా కొట్టి చంపి వేసినట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ, హాజరత్తయ్య, టంగుటూరు ఎస్సై వి. నాగమల్లేశ్వరరావు, జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను ఇరుగుపొరుగు వారిని అడిగి విషయాలను సేకరించారు. అలాగే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వెంకట రమణయ్య హత్యకు సంబంధించిన విషయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మృతుడు వెంకట రమణయ్య హత్యపై దర్యాప్తు చేసి దోషులను గుర్తించి చట్ట ప్రకారంగా కేసు నమోదు చేసి శిక్షిస్తామని తెలిపారు. మృతుని భార్య ఇది వరకే మృతి చెందినట్లు, కుమార్తె కుమారుడు హైదరాబాదులో ఉన్నట్లు సమాచారం.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు సైన్స్ ఫెయిర్ ఉపయోగం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్న తనం నుండి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండా లని విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి అన్నారు. గురువారం సిఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న మండలస్థాయి సైన్స్ ఫేర్ ప్రదర్శనను ఎంఇఓ పరిశీలించారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు అవసరమైన లేబొరేటరీ, క్రీడావసతులు,ఇతర అన్నివసతులు కల్పిస్తున్నట్లు అదేవిధంగా పియంశ్రీ పాఠశాలలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించి ప్రత్యేక ల్యాబ్ వసతులు కల్పించినట్లు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి రాణించాలని ఎంఇఓ సూచించారు. ఈసందర్భంగా మండలస్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో సిఎస్ పురం జడ్పిహైస్కూలు ప్రధమస్థానం,డిజిపేట హైస్కూలు రెండవస్థానం, నల్లమడుగుల హైస్కూలు మూడవస్థానం సాధించినట్లు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలల విద్యార్థులు శుక్రవారం ఒంగోలులో జరిగే జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ ప్రదర్శన పోటీల్లో పాల్గొంటారని ఎంఇఓ కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదవతరగతి వందరోజుల ప్రణాళిక నిర్వాహణను ఎంఇఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదరున్నిసాబేగం, బోడె ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పల్స్‌పోలియో గోడపత్రికల ఆవిష్కరణ

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తాసి ల్దార్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు సంవత్స రాల లోపు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు. ఎంపీడీవో ఎస్ వెంకటరమణ మాట్లాడుతూ ఆదివారం అయినప్పటికీ పాఠశాల భవనాలు తెరిచి ఉంచి పోలియో చుక్కల కార్యక్రమానికి సహకరించడం జరుగుతుంద న్నారు. గ్రామ పంచాయతీల సిబ్బంది పోలియో కేంద్రాల పరిసరాలు బ్లీచింగ్‌తో శు భ్రపరచవలసిందిగా ఆదేశించామన్నారు. ఐసిడిఎస్ శాఖ వారు మాట్లాడుతూ తమ సిబ్బంది ని కూడా ఏర్పాటు చేసి విజయవంతం చేస్తామన్నారు. భట్టిప్రో లు వైద్యాధికారి డాక్టర్ మొహసిన్ తాజ్ మాట్లాడుతూ తన ఆరోగ్య కేంద్ర పరిధిలో 2005 మంది ఐదు సంవత్సరా లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. వెల్లటూరు వైద్యాధికారి డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడు తూ తమ ఆరోగ్య కేంద్రం పరిధిలో 312 మంది పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. అన్ని శాఖల వారు కార్యక్రమానికి సహకరించి విజయవంతం అయ్యేలా చూడాలని కోరారు అలాగే విద్యుత్ శాఖ నుంచి కూడా ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ శ్రావణ్‌కుమార్**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: సకాలంలో గుర్తిస్తే మందులతో తగ్గించుకోవచ్చని కుష్టు వ్యాధి మొదట దశలో గుర్తిస్తే నయం చేసుకోవచ్చని మద్దిపాడు పీహెచ్సీ డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మద్దిపాడు ఆరోగ్య కేంద్రంలో పరిధిలో కుష్టు వ్యాధిపై ఇంటింటి కీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని 2027 వరకు కుష్టు వ్యాధి కేసులు జీరోకి తగ్గించాలని ఏటా వైద్య సిబ్బంది ద్వారా ముందుగానే లక్షణాలను గుర్తించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మొఖంపై మచ్చలు స్పర్శ లేకుండా ఉంటే అలాంటి లక్షణాలు ఉన్నవారు వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ముక్కు నొక్కబడి ఉంటుందని తెలిపారు. ముందుగా గుర్తిస్తే అంగవైకల్యం లేకుండా మందులతో వ్యాధిని నయం చేసుకోవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బాలకోటయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న ఎమ్మెల్యే ఉగ్ర ఉచిత కంటి వైద్యశిబిరం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేది శనివారం ఉదయం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యం లో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకరకంటి వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కేంద్రమైన సిఎస్ పురం పంచాయతీ వార్డు మెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు మండల ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహి ంచి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రినందు ఆపరేషన్లు చేయిస్తారని మండలంలోని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని అదేవిధం గా కంటి అద్దాలు పంపిణీ చేస్తారని అవస రమైన వారు తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని మన్నేపల్లి కార్తీక్ తెలిపారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలిగినప్పుడే వారి రౌడీషీట్ తొలగించడానికి అవకాశం ఉంటుందని స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు ఏర్పాటుచేసిన కౌన్సిలింగ్లో స్థానిక సీఐ రామకోటయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎస్సై జె.నాగరాజు అధ్యక్షత వహించారు. అనంతరం సిఐ రామకో టయ్య మాట్లాడుతూ గతంలో వివిధ కారణాల చేత రౌడీ షీటర్‌గా నమోదయినారని, అందు వల్ల మీ ఫేసు, వేలిముద్రలు రెండు తెలుగు రాష్ట్రాలలోని పోలీసుల వద్దా ఉన్నాయని, వాటి ద్వారా మిరు ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగిన గుర్తిస్తామని హెచ్చరించారు. కావున మీరు సత్ప్రవర్తనతో మెలిగి ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు, నేరాలకు, ఘోరలకు పాల్పడకు ండా ఉన్నట్లు మాకు భావిస్తే రౌడీ షీటర్‌గా తొలగిస్తామని అన్నారు. మీరు పోలీసులకు అందుబాటులో ఉండాలన్నారు. కొమరోలు మండలంలో 22 మంది రౌడీ షీటర్లుగా నమోదై ఉన్నారని వీరి సంఖ్యను రాబోయే రోజుల్లో తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రౌడీషీటర్ల పూర్తి సమాచారాన్ని ప్రతి పోలీస్ స్టేషన్లో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మోనాఫ్, పోలీసులు, రౌడీ షీటర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఖాళీ చేస్తున్న కలువకట్ట నిర్వాసితులు





అద్దంకి, మేజర్‌న్యూస్: రైనింగవరం రోడ్డు లోని కాకాని పాలెం నుండి మేదరమెట్ల రోడ్డు లోని సూర్య రెస్టారెంట్ వరకు ఒకటి పాయింట్ ఐదు కిలోమీటర్ల పొడవునా ఎన్ఎస్పీ కాల్వకట్ట ఆధునీకరణ పనులు చేపట్టారు. కాలవకు రెం డు వైపులా సి సి రోడ్డు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యం లో ఏళ్ల తరబడి కాలవకట్టపై నివాసం ఉంటున్న వారందరిని ఖాళీ చేయించేందుకు సింగరకొండ సమీపంలో నివేసిన స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇవ్వడం జరిగింది. బుధవారం సాయ ంత్రం వరకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బుధవారం రాత్రి అధికారులు నిర్వాసితులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుండి ఎవరికి వారే స్వచ్ఛందంగా ఇంటి సామాన్లను ప్రత్యేక వాహనాలలో తరలిస్తున్నారు. ఒకవైపు ఆక్రమణలు తొలగింపు, యంత్రాల సాయంతో చెట్లను తొలగించడం వంటివి చేస్తూ గ్రావెల్ తో కొత్త రోడ్డును నిర్మిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలోచనలకు అనుగుణంగా స్థానిక తెదేపా నేతలు ముందుండి కార్యక్రమాలను నడిపిస్తున్నారు. ఏది ఏమైనా ముందుగా అనుకున్న సమయానికి నిర్వాసితులను ఖాళీ చేయించి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జరపనున్నట్లు అధికారులు తెలిపారు.



## ఆనికాళ్ళపల్లెలో పర్యటించిన డిపిఓ వెంకటేశ్వరరావు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె గ్రామంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి యం.వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిసెంబర్ నెలను జలసురక్ష మాసం ప్రకటించినందున గ్రామంలో నీటి ట్యాంకులు, కుళాయిలు, పారిశు ద్ధ్యం, బోరు మోటారుల నీటి నమూనా పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి జిల్లా కలెక్టర్ డిసెంబర్ నెలను ప్రత్యేక జలసురక్ష మాసంగా ప్రకటించారని నెలలో పదిహేను రోజులకు ఒకసారి ట్యాంకులు శుభ్రం చేయాలని అదేవిధంగా తాగునీటి వసతులు పరిశీలించి శానిటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకటేశ్వరరావు, యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ యంపీడిఓ రమణయ్య, ఇఓపిఆర్డీ బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## హెూత్స్ సంస్థ సాయంకాల పాఠశాల

కొమరోలు, మేజర్‌న్యూస్: సి.హెచ్.ఎం నెదర్లాండ్ ఆర్థిక సాయంతో కొమరోలు మండలంలోని చింతలపల్లి గ్రామ పంచాయతీ కూరకువానిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి జనార్ధన్ నాయుడు సాయంకాల పాఠశాలను ప్రారంభించారు. వలస కార్మికుల కుటుంబాలలోని నిరాదరణకు గురి అవుతున్న కుటుంబాలలోని విద్యార్థినీ విద్యార్థుల స్వయం సమృద్ధికి ఈ పాఠశాలలు ఎంత గానో ఉపయాగపడుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు. హెూత్స్ స్వచ్ఛంద సంస్థ కార్య దర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతు నిరాదరణకు గురి అవుతున్న కుటుంబాలలోని విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు బాలల హక్కుల పరిరక్షణ, బాలల సమస్యలు నైపుణ్యాబివృద్ధిలపై ప్రత్యేక శిక్షణలు ఈ కేంద్రం ద్వారా ఇవ్వ బడును అని తెలిపినారు. సాయంత్రంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ జయప్రద, ఉపాధ్యాయులు శీను, సుబ్బరాయుడు, రమణయ్య స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియదాసు, వాలంటీర్ విజయ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పంచాయతీ అభివృద్ధి అధికారులు సచివా లయ సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అధిగమించా లని జిల్లా పంచాయతీ అధికారి యం.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో చేపడుతున్న స్వామిత్వ మ్యాపి ంగ్, ఆస్తుల రికార్డులు, ఇంటిపన్ను వదూలు,నాన్ టాక్స్ నమోదు,శానిటేషన్ నిర్వాహణ, చెత్తసేకరణ, క్లాప్ మిత్ర రెమ్యునరేషన్, పచ్చదనం పతిశుభ్రత అంశాలపై సమీక్ష నిర్వహించి పురోగతి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతిరోజూ శానిటేషన్ నిర్వహించాలని స్వామిత్వ సర్వే పూర్తి చేయాలని రహదారులపై చెత్తాచెదారం లేకుండా చూడాలని స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని శానిటేషన్ మీద ప్రత్యేక దృష్టిపెట్టి క్లాప్ మిత్రలకు ఇబ్బందులు లేకుండా చూసి గ్రామాలను స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్ది ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయడానికి అధికా రులు ప్రతిఒక్కరు కృషిచేయాలని డీపీఓ సూచించారు. కార్యక్రమంలో డీపీఓ యం.వెంకటేశ్వరరావు,ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డి,డిప్యూటీ ఎంపిడిఒ యం.వి. రమణయ్య,పంచాయతీ అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.